జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 7-08-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 747 పేజీలు: 4 వెల : రూ.7

## డీఎస్సీ నియామకాల్లో..

# మెగా దగా!

✳ తక్షణం సీబీఐ విచారణ వేయాలి ✳ యువతకు క్షమాపణ చెప్పండి ✳ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి ✳ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ✳ వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ✳ జిల్లా వ్యాప్తంగా దీక్షలు ప్రారంభం

శ్రీకాకుళం, ఆగస్టు 6 (వార్త): కూటమి ప్రభుత్వ హయాంలోనే డీఎస్సీలో మెగా అక్రమాలు చోటుచేసుకున్నాయని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. డీఎస్సీలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో పొన్నాడ బ్రిడ్జి వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలకు మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు, నిరుద్యోగ యువత రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న శాంతియుత నిరసనలని అన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు తప్పులు చేసినప్పుడు ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు, చైతన్యవంతమైన పౌరులు ప్రభుత్వాలను ప్రశ్నించడం సహజమన్నారు. తప్పిదాలు జరిగాయని రుజువైతే వాటిని సరిదిద్దుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో లోపాలపై కేంద్ర స్థాయిలో బాధ్యత వహించిన మంత్రి రాజీనామా చేశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ వ్యవహారంలో చోటుచేసుకున్న అక్రమాలకు విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి కార్యాలయం నుంచే అక్రమాలకు సంబంధించిన నిర్ణయాలు జరిగాయి. దొంగ సర్టిఫికెట్లు, మెరిట్ లేని సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందేలా రెండు జీవోలు విడుదల కావడం దురదృష్టకరమన్నారు. ప్రశ్నాపత్రాన్ని అప్లోడ్ చేసిన సిబ్బంది పరీక్షకు హాజరై మెరిట్‌లో ముందుకు రావడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. సుప్రీంకోర్టు సూచించిన రిజర్వేషన్ విధానాలను ప్రభుత్వం అమలు చేయలేదని, ఇన్ని అవకతవకలు బయటపడినప్పుడు ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. బాధ్యత వహించాల్సిన విద్యాశాఖ మంత్రి పదవి నుంచి తప్పుకుని, డీఎస్సీ పరీక్షను రద్దు చేసి మళ్లీ పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రకటించాలన్నారు. ముందుగా యువతకు క్షమాపణ చెప్పాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలను అణచివేయాలని చూడటం సరైన విధానం కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు చేపడుతున్న యువతను అభినందించిన ధర్మాన ప్రసాదరావు, తప్పిదాలను ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో మంచి సంప్రదాయమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సమాజం చూస్తూ ఊరుకోకూడదని, యువత భవిష్యత్తు కోసం అన్యాయాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో డీఎస్సీ పరీక్షకు హాజరై అన్యాయానికి గురైన నిరుద్యోగ యువత దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ రిలే నిరాహార దీక్షలకు నిరుద్యోగ యువత




పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సీబీఐ విచారణ జరపాలి

### మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: మెగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం నరసన్నపేటలో వైయస్సార్ జంక్షన్ వద్ద రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అడ్డదారుల్లో డీఎస్సీ నియమకాలు చేపట్టి విద్యార్థులు నిరుద్యోగ యువతీ యువతకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఈ మెగా డీఎస్సీ స్కామ్‌పై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని ఆయన కోరారు. డీఎస్సీ నిర్వహణలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన నిరుద్యోగ భృతి ఎక్కడ అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 చెప్పున్న తక్షణమే చెల్లించాలని ఆయన కోరారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని కృష్ణదాస్ అన్నారు. ఈ దీక్షా శిబిరంలో నరసన్నపేటకు చెందిన డీఎస్సీ బాధితుడు కోటిపల్లి అనిల్ కుమార్ హాజరై పరీక్షల నిర్వహణలో తనకు అన్యాయం జరిగిందని వివరించారు. తనకు న్యాయం జరిగేలా అందరూ సహకరించాలని కృష్ణదాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ బాధ్యత రహితం వల్లే వేలాదిమంది ప్రతిభావంతులు నష్టపోయారని పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో నరసన్నపేట నియోజకవర్గ పరిశీలకులు అంధవరపు సూరిబాబు, ఎంపీపీ ఆరంగి మురళీధర్, రాష్ట్ర పొందర కూరాకుల విభాగ అధ్యక్షుడు రాజాపు అప్పన్న, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్‌రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బూరెల్లా శంకరరావు, బీసీ సెల్ కార్యదర్శి పతివాడ గిరీశ్వరరావు, బూత్ కమిటీ అధ్యక్షులు దామా మన్మథ, మాణిక్య విభాగం అధ్యక్షులు కేసిహెచ్పి గుప్తా, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు తరంగ నరసింహారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పాగోటి రాజారావు, పట్టణ అధ్యక్షులు పొట్నూరు ట్నూర్ సాయిప్రసాద్. తదితర విభాగాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# చిన్నారులకు తల్లి ముర్రిపాలు ఎంతో శ్రేష్టం

* తొలి ముర్రిపాలు బిడ్డలకు తప్పక పట్టాలి
* ఐసీడీఎస్ సీడీపీఓ పి.అరుణ
* అంగన్ వాడీ కేంద్రాల్లో కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

**మందస, ఆగస్టు 6(వార్త):** చిన్నారులకు తల్లి ముర్రిపాలు ఎంతో శ్రేయస్కరమని, తొలి ముర్రిపాలు బిడ్డలకు తప్పక పట్టాలని మందస ప్రాజెక్టుఐసీడీఎస్ సీడీపీఓ పెద్దింటి అరుణ అన్నారు. మందస మండలంలోని మందస-2 సెక్టార్ లోని చీపి, సిరిపురం సెక్టార్ లోని పొత్తంగి అంగన్ వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా సీడీపీఓ అరుణ మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రతీ సంవత్సరం ఆగస్టు 1నుండి 7వరకు నిర్వహించబడతాయన్నారు. దీనిలో భాగంగానే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మందస-1 సెక్టార్ లో గల ఉమాగిరి అంగన్ వాడీ కేంద్రంలో తల్లి పాలు వారోత్సవాలు సీడీపీఓ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. పుట్టిన గంటలోపు తొలి ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువుకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ముర్రిపాలు ప్రాధాన్యత తెలియజేయడానికే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు నీరు కూడా పట్టకుండా కేవలం తల్లిపాలే సంపూర్ణ ఆహారం ఇవ్వాలన్నారు. ఇది బిడ్డ మెదడు అభివృద్ధికి, శారీరక ఆరోగ్యానికి ఎంతగానో సహాయపడుతుందన్నారు. అంతకు ముందు పీఓ అరుణ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. ఈ సందర్బంగా గర్భిణీలకు సాముహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సీహెచ్.వి.రామలక్ష్మి, పి.జయలక్ష్మి, జె.లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## మత్స్యకారుల సంక్షేమానికే.. సమూహ బీమా

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి/సంతబొమ్మాళి, ఆగస్టు 6 (వార్త):**ప్రధాని మత్స్య సంపద యోజన కింద అమలు చేస్తున్న సమూహ ప్రమాద బీమా పథకం ద్వారా మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సముద్రం, జలాశయాలపై వేటపైనే ఆధారపడి జీవించే మత్స్యకారులపై పైసా భారం పడకుండా, ప్రతి సభ్యునికి చెల్లించాల్సిన రూ.79.96ల ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని స్పష్టం చేశారు. 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల మత్స్యకారులు, చేపల రైతులు, వేట వృత్తి అనుబంధ వర్గాల వారందరికీ ఈ ఉచిత బీమా సౌకర్యం వర్తిస్తుందని వివరించారు. వేట సమయంలో లేదా ఇతర రూపాల్లో జరిగే ప్రమాదాల బారిన పడి మరణించినా, శాశ్వత సంపూర్ణ వైకల్యం పొందినా ఆ కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందుతుందని మంత్రి తెలిపారు. అలాగే శాశ్వత పాక్షిక వైకల్యానికి రూ.2.50 లక్షలు, ప్రమాదం వల్ల ఆసుపత్రి పాలైతే చికిత్స నిమిత్తం రూ.25,000 వరకు బీమా సాయం అందుతుందని పేర్కొన్నారు. రోడ్డు, రైలు, అగ్ని ప్రమాదాలు, నీటిలో మునిగిపోవడం, విద్యుత్ షాక్, యంత్రాల ప్రమాదాలు, పాము కాటు, విషకీటకాల కాటు, అడవి జంతువుల దాడులు వంటి పలు రకాల అపశృతులకు ఈ బీమా వర్తిస్తుందని వెల్లడించారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి 120 రోజుల్లోగా క్లెయిమ్ సమాచారాన్ని అందించి, 180 రోజుల్లోగా దరఖాస్తుతో పాటు సంబంధిత పత్రాలు సమర్పిస్తే.. 90 రోజుల్లోనే క్లెయిమ్‌ను పరిష్కరించి బాధితులకు ఆర్థిక సాయం అందిస్తారని మంత్రి తెలిపారు. మత్స్యకారులు, వారి కుటుంబసభ్యులు ఈ పథకం వివరాల కోసం టోల్ ఫ్రీ నంబరు 1800-425-1660, ల్యాండ్‌లైన్ 040-24000109 లేదా www.gaispmmsy.com వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.

## నేడు వేల్పురాయిలో పర్యటన

రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు రణస్థలం మండలం వెల్పురాయి రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే)లో నిర్వహించే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల సాగు అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులకు అవగాహన కల్పించి, పలు సూచనలు అందించనున్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**మెళియాపుట్టి ఆగస్టు 6 (వార్త):** గ్రామస్థాయిలో బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నెమలిపురి రవికుమార్ అన్నారు. మండలంలో గల పట్టుపురం గ్రామ శివాలయం ప్రాంగణం వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో గురువారం నాడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చ, సర్ పై అవగాహన, కేంద్ర రాష్ట్ర పార్టీ ఆదేశాల పాటించడం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన, స్థానిక సమస్యలు, జనతా వారధి అనే గ్రీవెన్స్, మన ఊరు - మన జెండా, మన్ కీ బాత్, చేరువ, మన గుడి - మన బడి, స్థానిక ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల ఇన్చార్జి జె. పరమేశ్వరరావు, పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రాఘవరావు, పూర్వపు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ శరత్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు టి. భూపతిరావు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వి. రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్. వెంకట్రావు, మండల ప్రధాన కార్యదర్శి బి. శాంతారావు, పోలాకి మురళి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వి. భోగేశ్వరరావు, కిషన్ మోర్చా అధ్యక్షులు బి. పాపారావు, ఎస్టీ మార్చా అధ్యక్షులు ఎస్. రాములు, మండల ఉపాధ్యక్షులు కె. మురళీధర్, సిహెచ్ బాబుజీ, శ్రీనివాస్, కృష్ణారావు, నాగమణి, వి. రోజాకుమారి, తిరుపతిరావు, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మందసలో ఎంఎల్ఏ గౌతు శిరీషా పర్యటన

**మందస, ఆగస్టు 6(వార్త):**పలాస నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌతు శిరీషా ఈ నెల 7న మందస మండలంలో పర్యటించనున్నారని తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన చెప్పారు. ఉదయం 10 గంటలకు మందస మండలంలోని గిరిజన ప్రాంతమైన చీపి గ్రామ పంచాయతీలో సవరరాజపురం, దాలసిరి గ్రామాల్లో అంగన్ వాడీ భవనాలు ప్రారంభిస్తారని దుర్యోధన చెప్పారు. అనంతరం చొక్కంబో, బొందికరి బ్రిడ్జిలను ప్రారంభోత్సవం చేస్తారన్నారు.సాయంత్రం 4గంటలకు మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన నారాయణపురం గ్రామంలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ చేయనున్నారని, అదే గ్రామంలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వ విజయాలు కార్యక్రమం నిర్వహించనున్నారన్నారు. కార్యక్రమాలకు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తప్పని సరిగా హాజరుకావాలన్నారు.

## లోకోస్ యాప్ పై మహిళలకు అవగాహన



**మందస/వజ్రపుకొత్తూరు, ఆగస్టు 6(వార్త):** వజ్రపుకొత్తూరు మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో మండల స్థాయిలో లోకోస్ ప్రొఫైల్ పై వీఓఏలకు, సీసీలకు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ లో ఏపీఎం ప్రసాదరావు మాట్లాడుతూ ఎస్ హెచ్ జి కట్ ఆఫ్ డేటా లోకోస్ యాప్ లో ఎంట్రీ చేయు విధానం, వీఓ కట్ ఆఫ్, నెలవారి ఆర్థిక లావాదేవీల వివరాలు లోకోస్ యాప్ లో నమోదు చేయడంపై శిక్షణ ఇచ్చారు. సంఘ సభ్యుల సమాచారం తప్పుగా ఉంటే మార్చుకోవాలని, లోకోస్ యాప్ లో తక్కువ సభ్యులు ఉంటే సభ్యులను చేర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం గొడబ ప్రసాదరావుతో పాటు లీగల్ కోఆర్డినేటర్ కిషోర్, సీసీలు హరిప్రియ, నీలవేణి, రేణుక, వెంకటేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, కోశాధికారి చంద్రకళ, అకౌంటెంట్ మీనా, డేటా ఆపరేటర్ మోహన్, వీఓఏలు పాల్గొన్నారు.

## 8న మందసలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మందస, ఆగస్టు 6(వార్త):**మందస మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యజ్ఞేశ్వరరావు తెలిపారు. ఈ నెల 8న(శనివారం) మందసలోని 33/11 సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ పనులు జరుగుతాయన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మందసటౌన్, హెున్నాళి, సిరిపురం, చీపి, బుడారిసింగి, సొండిపూడి, కొత్తపల్లి, బొగాబంద, కిల్లోయి, సాబకోట, నర్సింగపురం, పిడిమందస, కుంటికోట తదితర గ్రామాల పరిసరి ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు.

## మొక్కల సంరక్షణ ప్రజల బాధ్యత



**మందస, ఆగస్టు 6(వార్త):** మేజర్ పంచాయతీ మందస పరిధిలోని మెయిన్ రోడ్డు డివైడర్‌లో 'ఎస్ఎంఆర్ ఫౌండేషన్', 'గో గ్రీన్' సంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మందస పంచాయతీ కార్యనిర్వహణాధికారి బమ్మిడి నవీన్ కుమార్ పాల్గొని, మెయిన్ రోడ్డు డివైడర్‌లోని అంబేద్కర్ జంక్షన్ సమీపంలో మొక్క నాటారు. అనంతరం దాత శానాపతి కిషోర్ కుమార్ అందించిన ఐరన్ ట్రీ గార్డును నవీన్ కుమార్ స్వయంగా మొక్కకు అమర్చారు. ఈ సందర్భంగా ఈఓ నవీన్ కుమార్ మాట్లాడుతూ పరిసరాల పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించే లక్ష్యంతో 'గో గ్రీన్' సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని కొనియాడారు. మొక్కలను, కాపాడుకునే బాధ్యతను ప్రతి ఒక్కరూ చేపట్టినప్పుడే నిజమైన పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గతంలో డివైడర్ పరిశుభ్రంగా ఉండేందుకు ఎస్ఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ప్లాస్టిక్ డబ్బాలను ఏర్పాటు చేశారని గుర్తు చేస్తూ, మందస అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎస్ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పట్నాల మోహనరావుఆచారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పంచాయతీ సిబ్బంది పారిశుధ్య నివారణకు శాయశక్తులా కృషి చేస్తున్నప్పటికీ, ప్రజల్లో అవగాహన పెరిగినప్పుడే డివైడర్లను సంపూర్ణంగా పరిశుభ్రంగా ఉంచగలమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సిబ్బందితో పాటు ప్రముఖ సోషల్ వర్కర్ గిన్ని తిరుపతిరెడ్డి, దేవరశెట్టి మార్కండేయులు, పైల రాధాకృష్ణ, గిరిజన సంఘం నాయకుడు సవర ధర్మారావు, బాలు, పాత్రికేయుడు మేడిమి శ్రీను, సాయికుమార్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాలో శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థుల విజయం



**పలాస, ఆగస్టు 6 (వార్త):** శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో గురువారం నిర్వహించిన ఛాంపియన్షిప్ కప్--2026 జిల్లాస్థాయి యోగా పోటీల్లో రామకృష్ణాపురంలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. 17 సంవత్సరాల లోపు బాలబాలికల విభాగంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు చరణ్, జస్వంత్, యదువంశీ, చిరంజీవి, తనీష్ తొలి ఐదు స్థానాలను కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు, విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థుల ఈ విజయంపై ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి, ఉపాధ్యక్షులు తాలాసు శ్రీనివాస్, శరత్, కోచ్ కిరణ్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు జగదీష్



**ఇచ్ఛాపురం ఆగస్టు 6 (వార్త):**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అమరావతి చాంపియన్‌షిప్ యోగా పోటీల్లో ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి పాలేపు సాయి జగదీష్ ప్రతిభ చాటాడు. శ్రీకాకుళంలో గురువారం నిర్వహించిన పోటీల్లో 17 సంవత్సరాల వయో విభాగంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొందాడు. ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు సాయి జగదీష్‌ను అభినందించారు. జిల్లా స్థాయి పోటీల్లో వివిధ క్రీడాంశాల్లో విజేతలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తున్నారు.

## మెళియాపుట్టి కేంద్రంగా ఐటిడిఎను మంజూరు చేయాలి

### ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంకల మాధవరావు డిమాండ్



**మెళియాపుట్టి ఆగస్టు 6 (వార్త):**మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ మంజూరు చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంకల మాధవరావు డిమాండ్ చేస్తున్నారు. గురువారం నాడు స్థానిక తహసిల్దారు కు ఆదివాసి భూముల రక్షణకు 1/70 చట్టాన్ని అమలు చేయాలని, ఆదివాసి గ్రామాలన్ని 5వ షెడ్యూల్లో చేర్చాలని, జిల్లాల విభజనలో ఐటీడీఏ కోల్పోయిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన 16 మండలాల ఆదివాసీలకు భౌగోళికంగా అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందని, కూటమీ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో పాతపట్నంలో చంద్రబాబునాయుడు పాతపట్నంలో జరిగిన బహిరంగ సభలో ఐటీడీఏ మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే 5వ షెడ్యూల్లో ఆదివాసి గ్రామాలు లేనందున ఆదివాసీలు అనేక రకాలుగా నష్టపోతున్నారని, ఇక్కడ 1/70 చట్టం వర్తించడం లేదని, జీవో నెంబర్ 3 వర్తించడం లేదు. 1980వ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం వేసిన దిలీప్ సింగ్ భూరియా కమిషన్ ఆనాడు 240 గ్రామాలు ఐటీడీఏలో సందర్శించి 5వ షెడ్యూల్లో చేర్చాలని అందులో మెలియపుట్టి మండలంలో 60 గ్రామాలు, మందస, పలాస, పాతపట్నం, కొత్తూరు అనేక మండలాల్లో ఉన్న ఆదివాసి గ్రామాలన్ని చేర్చాలని నివేదించినప్పటికీ ఈ నివేదిక ఇప్పటివరకు అమలు జరగడం లేదని, 1/70 చట్టం వర్తించక ఆదివాసి ప్రాంతంలో భూములు అన్ని గిరిజనేతరుల చేతుల్లోనే ఉన్నాయని, తక్షణమే ఐటిడిఏ మంజూరు చేయాలని ఐదవ షెడ్యూల్లో ఆదివాసి గ్రామాలు చేర్చాలని 1/70 చట్టం అమలు చేయాలని జీవో నెంబర్ 3 కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు అఖిలభారత రైతుకులీ సంఘం మండలం నాయకులు సవర భాస్కర్ రావు, సవర శ్రీను, గణేష్, అరుణోదయ జిల్లా కార్యదర్శి సోమేశ్, మోహన్, శంకర్, తిరుపతి శివ తదితరులున్నారు.

## రెండేళ్ల పాలనపై ఇంటింటా ఎమ్మెల్యే శిరీష ప్రచారం



**పలాస, ఆగస్టు 6 (వార్త):** రెండేళ్ల పాలనపై ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే ఉద్దేశంతో వజ్రపుకొత్తూరు మండలం సైనూరు గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొని ప్రభుత్వ రెండేళ్ల పాలనా నివేదిక కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, మెగా డీఎస్సీ, పేదలకు ఇళ్ల నిర్మాణం, జల్ జీవన్ మిషన్, 'మీ భూమి--మీ హక్కు' వంటి పథకాల గురించి ప్రజలకు వివరించారు. పలాస నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, పాఠశాలలు, ఆసుపత్రుల ఆధునీకరణ పనులను వేగవంతంగా చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధి అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## చర్చలతోనే వివాదాలకు పరిష్కారం

### మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి

**పలాస, ఆగస్టు 6 (వార్త):**మధ్యవర్తిత్వం దేశం కోసం కార్యక్రమంలో భాగంగా పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, కోర్టు విచారణలతో పాటు పరస్పర చర్చల ద్వారా కూడా వివాదాలను సులభంగా పరిష్కరించుకుని న్యాయం పొందవచ్చని తెలిపారు. మధ్యవర్తిత్వ ప్రక్రియలో ప్రత్యేక శిక్షణ పొందిన న్యాయవాద మీడియేటర్లు సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ కక్షిదారులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద మీడియేటర్లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, పోలీసులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

# మాజీమంత్రి సీదిరి క్షేమానికి గంగువాడలో పూజలు

**మందస, ఆగస్టు 6(వార్త):** గంగమ్మ తల్లి.. నీ బిడ్డ సీదిరి అప్పలరాజును చల్లగా చూడు తల్లీ.. కూటమి ప్రభుత్వం వేధింపుల నుంచి కాపాడు తల్లి.. అక్రమ అరెస్టు నుంచి విడుదల కల్పించు గంగామాత.. అభివృద్ధి ప్రదాతగా పేరొందిన అప్పలరాజును అన్యాయంగా, అక్రమంగా వేధిస్తున్నారు.. వేధించే వారికి తగిన బుద్ధి చెప్పు తల్లీ.. అంటూ గంగపుత్రులు గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు జరిపారు. మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును అక్రమంగా అరెస్టు చేశారని, ఆయన క్షేమంగా రావాలని సాగర తీరంలో మత్స్యకారులు ప్రార్థనలు జరిపారు. మత్స్యకారుల పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు క్షేమం, త్వరితగతిన విడుదలకై పలాస నియోజకవర్గంలోని మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన గంగువాడ గ్రామ సముద్ర తీరంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాగర మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు పొట్టి ధర్మారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, మత్స్యకారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు గంగమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తూ, డాక్టర్ సీదిరి అప్పలరాజు క్షేమంగా ఉండి త్వరలోనే ప్రజల మధ్యకు తిరిగి రావాలని కోరారు. అప్పలరాజుపై కొనసాగుతున్న కేసుల్లో న్యాయం జరిగి, మళ్లీ ప్రజాసేవలో పాల్గొనే అవకాశం కలగాలని మొక్కుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ, స్వర్గీయ జుత్తు జగన్నాయికులు పలాస నియోజకవర్గ ప్రజలకు అందించిన



సేవలను స్మరించుకున్నారు. అదే మత్స్యకార సమాజానికి చెందిన డాక్టర్ సీదిరి అప్పలరాజు కూడా ప్రజాసేవలో విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయనపై రాజకీయ కక్షసాధింపుతో చర్యలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ, సత్యం, న్యాయం చివరికి విజయం సాధిస్తాయని, అప్పలరాజు గారు మరింత ప్రజాభిమానంతో తిరిగి ప్రజల మధ్యకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు కొమర దేవరాజు, అంబటి ఆనంద్, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు బత్తిని లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కొమర వాసు, గుంట లోకనాథం, పొట్టి యర్రయ్య, లైసెట్టి నారాయణ, నల్ల పరుశు రాం, దున్న హరికృష్ణ, తెప్పల గున్నయ్య, జుత్తు నారాయణ, జుత్తు భూపతి, మర్ల సంతోష్, గొలుసు చంద్రశేఖర్, పూలరి పీతాంబరం, బత్తిని తేజేశ్వరరావు, తాడల అప్పలస్వామి, కీలు మోహన్‌రావు, గుంట కపిల్, సంగారు కృష్ణారావు, పల్లేటి రూపారావు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్సీ స్కాంపై సీబీఐతో విచారణ జరిపించండి




**మెళియాపుట్టి ఆగస్టు 6 (వార్త):** డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నయాని దీనిపై సిబిఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ మెళియాపుట్టి మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహం వద్ద గురువారం వైసిపికి చెందిన పాతపట్నం, మెళియాపుట్టి మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒకరోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పార్టీ నాయకులు తెలియజేస్తునే డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వస్తున్న ఆరోపణలపై నిజానిజాలు వెలుగులోకి రావాలంటే సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల హామీ మేరకు ప్రతి నిరుద్యోగికి నెలకి 3వేలు నిరుద్యోగ భృతి అమలు చేయాలని, వివిధ డిమాండ్లతో కూడిన నినాదాలను ఆ పార్టీకి నాయకులు చేశారు. అంతకుముందు రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శిబిరం వద్దకు పాతపట్నం సీఐ ఎన్. వెంకటరావు సందర్శించి, నిరసనకారులు శాంతియుతంగా దీక్షను కొనసాగించాలని, రహదారుల పైకి వెళ్లకుండా దీక్షా స్థలానికే పరిమితం కావాలని పోలీసుల సూచన మేరకు నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. దీక్ష శిబిరంలో వైసిపి పార్టీ నాయకులు బైపోతు ఉదయ్ కుమార్, ఉర్లన బాలరాజు, పోలాకి జైమినిరావు, జనపరెడ్డి కన్నబాబు, పల్లి యోగేశ్వరరావు, సవర ఆదినాయుడు, గణపతి ప్రధాన్, ఉర్లన ఋషి, లింగాల సంజీవరావు, అలికాన మాధవ రావు, సలాన జనార్ధన, నక్క బాబురావు, సవిరిగాన ప్రదీప్, ఇప్పిలి నారాయణరావు, జగన్, ఏనుగుతల సూర్యం, ఏవి సురేష్, పరపటి యోగేశ్వరరావు, సుభాష్, సత్యం, రాజారావు, భాస్కరరావు, కిరణ్ కుమార్ రెడ్డి, మనీ, రవి తదితర ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## బొడ్డపాడులో ఇంటింటా ప్రచారం

**పలాస ఆగస్టు 6 (వార్త):** బొడ్డపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం గురువారం ముమ్మరంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు స్థానిక సమస్యలు, ప్రజల అభిప్రాయాలను నాయకులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల ఆశీస్సులు, ఆదరణే తమకు బలమని, ప్రజా సేవే లక్ష్యంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలాస తెలుగు యువత అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు (కేడీఆర్), పలాస పీఏసీఎస్ డైరెక్టర్ బొడ్డు దుష్యంత్, 99 బూత్ కో-కన్వీనర్ తామాడ ధర్మారావు, బొడ్డపాడు దుర్యోధన, పోతనపల్లి రామారావు, తామాడ సింహాద్రి, బత్తిని నీలవేణి, తంగుడు దేవిక, పోతనపల్లి లక్ష్మి, పోతనపల్లి జువ్వమ్మ, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల చెంతన పాఠశాలల ఆటోలు



**సోంపేట, ఆగస్టు 6 (వార్త):** గ్రామాల నుంచి ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను కిక్కిరిసి పెద్ద సంఖ్యలో ఆటోలలో తరలిస్తున్న పరిస్థితుల పట్ల ఇచ్ఛాపురం వైసిపి సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన పర్యటనలో సోంపేట, కంచిలి మండలాల్లో పలుచోట్ల ఇలా ప్రమాదకరంగా విద్యార్థులతో ప్రయాణిస్తున్న ఆటోలను నిలిపి డ్రైవర్లతో మాట్లాడి కౌన్సిలింగ్ చేశారు. ఈ సమాచారాన్ని పత్రికలకు అందజేశారు. కిక్కిరిసి విద్యార్థులతో ప్రయాణిస్తున్న ఆటోల ప్రమాదాలు అనేక చోట్ల జరుగుతూ ఎన్నో కుటుంబాలకు గుండె కోత మిగులుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు ఇటువంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు కాలేరని అన్నారు. ప్రమాదకరమైన ఇటువంటి ప్రయాణాల పట్ల అందరూ జాగ్రత్త వహించాలని కోరారు. ఒక్కొక్క ఆటోలో ఐదు, ఆరు గురు ప్రయాణించాల్సిన చోట 20 మందికి పైగా విద్యార్థులు ప్రయాణించడం ఎంతవరకు శ్రేయస్కరమని ప్రశ్నించారు.

## జ్ఞానభారతికి ఎన్‌సిసి యూనిట్ మంజూరు



**ఇచ్ఛా పురం ఆగస్టు 6 (వార్త):** జ్ఞాన భారతి పాఠశాలకు ఎన్ సి సి యూనిట్ మంజూరు అయ్యింది. ఈ మేరకు అధికారులు పాఠశాలకు విచ్చేశారు. ఎన్ సి సి లో చేరెందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులకు వివిధ పరీక్షలను నిర్వహించారు. ఆర్మీ అధికారులు సిహెచ్ఎం – అమొల్ బి, హావల్దార్ ప్రతాప్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించి చేరెందుకు కావలసిన ప్రాథమిక అర్హతలను పరిశీలించారు. మొదటి ఏడాది కావడంతో 25 మంది క్యాడెట్ లను నియమించుకునే అవకాశం కల్పించారు. 15 మంది బాలురును, పదిమంది బాలికలను ఎంపిక చేశారు. బాలురు, బాలికల నుంచి చెరో నలుగురు చొప్పున రిజర్వ్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ ఎన్ సి సి లో చేరడం ద్వారా ఏ బి సి సర్టిఫికెట్లను పొందవచ్చునని ఉద్యోగ విద్యా అవకాశాలలో ఈ సర్టిఫికెట్లను సాధించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని వివరించారు. జ్ఞానభారతి మీడియం స్కూల్ కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండ, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, పాఠశాల విభాగం శిక్షకుడు రామచంద్రారెడ్డి, కేర్‌టేకర్స్ బి స్వాతి, ఫైజాన్ ఖాన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల డీఈవో తనిఖీ

**ఇచ్ఛాపురం ఆగస్టు 6 (వార్త):** జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు, టెక్కలి పలాస డివిజన్ డిప్యూటీ డిఇఓ విలియమ్స్ పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇచ్ఛాపురం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వెయ్యి మంది విద్యార్థుల కంటే ఎక్కువగా ఉన్న స్కూల్స్ కు ప్రత్యేక సదుపాయాలు కల్పించే విషయంలో భాగంగా ఇచ్ఛాపురం నందు పి ఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో రికార్డులు ,విద్యార్థుల వివరాలు పరిశీలించి నివేదిక రూపొందించి అందజేశారు . 10వ తరగతి పిల్లలందరితోని కూడా ఇంటరాక్ట్ అయ్యారు.విద్యార్థులు గత సంవత్సరంలో సాధించిన విజయాలు కంటే ఈ సంవత్సరంలో ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించాలని గవర్నమెంట్ మిషన్ మార్చ్ పథకాన్ని ప్రతిరోజు సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటలకు స్లిప్ టెస్ట్ పెట్టే విధంగా ప్రణాళిక రచించిందని అందరు విద్యార్థులు తప్పనిసరిగా అటెండ్ కావాలని అన్నారు . గత సంవత్సరంలో వచ్చిన 10వ తరగతి మార్కులు 590 కంటే ఈ సంవత్సరం ఎక్కువ మార్కులు తీసుకురావాలని కోరారు .పాఠశాల లైబ్రరీ, ల్యాబ్లు పరిశీలించారు మిడ్ డే మీల్స్ నై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వెయ్యికి పైగా విద్యార్థులు ఉన్న కారణంగా ప్రభుత్వం 1000 ప్లస్ స్కూల్స్ కి ప్రత్యేక సదుపాయాలు సమకూర్చు సమకూర్చగలదని దానికి సంబంధించి రిపోర్టు కమిషనర్ కి పంపించడం జరుగుతుంది అని చెప్పారు.




## పలాసలో వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్షలు

**పలాస, ఆగస్టు 6 (వార్త):** ఎన్నికల సమయంలో ప్రజలకు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ



పలాస నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాశీబుగ్గ జీఎంఈ కాలనీలోని 'ప్రగతి భవన్' వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి హాజరై దీక్షా శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం నిరంకుశ, ప్రజావ్యతిరేక పాలన సాగిస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని, నిరుద్యోగ యువతను తీవ్ర నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు. డీఎస్సీ నియామకాల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ తన బాధ్యతలకు తగిన విధంగా వ్యవహరించలేదని ఆరోపిస్తూ, డీఎస్సీ అంశంపై సమాధానం చెప్పాలని, నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని శ్రీదేవి డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ప్రజల గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అయితే ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి అరాచక పాలన సాగిస్తోందని విమర్శిస్తూ, ప్రజల హక్కుల కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజవర్గ వైసిపి పరిశీలికులు ఎన్ని ధనుంజయ రెడ్డి , పలాస టౌన్ వైసిపి అధ్యక్షులు శిస్టు గోపి, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు దువ్వాడ రవి, పలాస నియోజవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు బమ్మిడి సంతోష్ కుమార్, మందస మండలం ఎంపీపీ దొక్కరి దానయ్య, మండల నాయకులు చింతాడ గణపతి, వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.


గాంధీ,నర్తు వరప్రసాద్ రావు, నీలాపు జగదీష్ రెడ్డి, కరగాన వల్లభరావు ఇసురు తులసీ రామ్, బుద్దెపు త్రినాధ్, బచ్చు జగన్, దక్కత నూకయ్య రెడ్డి, నీలాపు సారధి రెడ్డి,సాడి జయరామ్ సప్ప వంశీ యాదవ్ బోరుపద్ర పాపయ్య బాధకల మోహన్ దాస్, శ్రీరామ్ రెడ్డి కొయ్య గోపాల్, బొబ్బిలి దేవరాజ్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్ష లో సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, నర్తు నరేంద్ర యాదవ్,పిలక రాజ్యలక్ష్మి, నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్, పైల దేవదాస్ రెడ్డి,బోర పుష్ప, ఆసి పురుషోత్తం రెడ్డి, బచ్చు రఘునాదం రెడ్డి,లు కూర్చున్నారు.

## ఇచ్ఛాపురంలో రిలేనిరాహార దీక్షలు ప్రారంభం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 6(వార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇచ్ఛాపురం లో సమన్వయకర్త శాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఆధ్వర్యంలో తొలి రోజు రిలే నిరాహార దీక్ష ప్రారంభమైంది. నిజాయితీగా చదివిన నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని అన్నారు. డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని మెగా డి ఎస్ సి లో అక్రమాలపై సిబిఐ చేత విచారణ జరిపించాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు,రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, యస్ సి సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్లా దేవరాజు, వైసీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఉలాల భారతీ దివ్య, వైసీపీ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్, మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ లు ఉప్పాడ నారాయమ్మ, తడక యశోద జోగారావు, ఇప్పిలి లోలాక్షి క్రిష్ణారావు, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్ రెడ్డి, కడియాల ప్రకాష్, మునిసిపల్ వింగ్ అధ్యక్షులు కాళ్ల సత్యశీ , పిలక యాదవ రెడ్డి పిలక సంతు, బార్ల నాగభూషణం, ఆసి పురుషోత్తం రెడ్డి, సాలిన

## సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే కలమట



**కొత్తూరు, ఆగస్టు 6 (వార్త):** పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి గురువారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతంపేట ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల పరిపాలనా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పరిధి మాన్యం జిల్లాకు మాత్రమే పరిమితమై ఉండటంతో, శ్రీకాకుళం జిల్లా పరిధిలోని గిరిజనులు తమ సమస్యలు, వినతిపత్రాలు ఏ అధికారికి అందజేయాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. గిరిజనులకు పరిపాలనా సేవలు సులభంగా అందేలా సీతంపేట ఐటీడీఏ పరిపాలనా అధికారాలను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రిని కోరారు.దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.అనంతరం పాతపట్నం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, జిల్లా రాజకీయ పరిణామాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కలమట వెంకటరమణమూర్తి కోరగా, పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యేకి నోటరీ బైరి కృతజ్ఞతలు

**ఇచ్ఛాపురం ఆగస్టు 6(వార్త):** ఇటీవలి నోటరీ గా నియమితులయిన న్యాయవాది అనపాన భైరాగి రెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందలం అశోక్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. తనని నోటరీ గా నియమించి నందుకు గాను ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ జి పి నాగరాజు పాత్రో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

**ఇచ్ఛాపురం ఆగస్టు 6 (వార్త):** 1991-92 టెన్త్ క్లాస్ బ్యాచ్, ఇచ్ఛాపురం లో ఉన్న తోటి విద్యార్థికి అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కారణంగా 35,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఇటీవలి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమం లో తోటి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**జి.సిగడాం, ఆగస్టు 6(వార్త):** ఎల్నినో దృష్ట్యా ఏర్పడిన వాతావరణ పరిస్థితుల నేపథ్యాన రైతులు పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులు వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి లాభాలు వస్తాయని రణస్థలం వ్యవసాయాధికారి ఏడీ వద్దాది శ్రీనివాసరావు, ఏఒ బెండి బాజ్జీ అన్నారు. గురువారం సంతవురిటి గ్రామంలో రైతులకు ఆర్ పి ఎల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఆర్ఎస్, కెవిఆర్ ఆముదాలవలస సీనియర్ శాస్త్రవేత్త చిట్టిబాబు కిరణ్ కమార్ పాల్గొన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సోమేశ్వరరావు సమక్షంలో రైతులతో కలిసి పంటలను పరిశీలించి సూచనలు తగు జాగ్రత్తలు తెలియజేశారు.




## శ్రీకాకుళం

## ఎంపీపీ దాసు పరామర్శ



**సోంపేట ఆగస్టు 6 (వార్త):** ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు గురువారం ఇసుకల పాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన నూరేళ్ల వయసుగల బైపల్లి జోగమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలి పారు. బైపల్లి రామారావు, వల్లయ్య, కామయ్య, దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వంట సామగ్రి ప్రారంభం



**పలాస, ఆగస్టు 6 (వార్త):** తల్లి పాలు వారోత్సవాల సందర్భంగా బొడ్డపాడు గ్రామ పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించిన నూతన ఎలక్ట్రికల్ స్టవ్‌తో పాటు ఇతర వంట సామగ్రిని గురువారం ప్రారంభించారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలాస తెలుగు యువత అధ్యక్షులు కిక్కర ఢిల్లీరావు (కే డి ఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లి-శిశు సంక్షేమ కార్యక్రమాల ప్రాధాన్యాన్ని వివరించి, ప్రజల ఆరోగ్యం, పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమానికి తమ సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు దుష్యంత్, జడ్.పి.హెచ్ స్కూల్ చైర్మన్ గర్తం తులసిరావు, ఎంపీఫ్ స్కూల్ చైర్మన్ పోతనపల్లి గుణావతి, పంచాయతీ కార్యదర్శి బమ్మిడి రేవతిపతి, జుత్తు చిరంజీవి, నాయుడు మోహన్, మద్దిల ధర్మారావు మాస్టర్, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్ సీహెచ్ దానమ్మ, పిల్లల తల్లులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలాసలో సీపీఐ ప్రజా పాదయాత్ర ప్రారంభం




**పలాస, ఆగస్టు 6 (వార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సీపీఐ చేపట్టిన జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా పలాస--కాశీబుగ్గలో గురువారం ప్రజా పాదయాత్ర నిర్వహించారు. ఆగస్టు 6 నుంచి 15 వరకు చేపట్టనున్న ప్రచార యాత్రలో భాగంగా స్థానిక వార్డుల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగాలు, నల్లధనం వెలికితీత, 'మేక్ ఇన్ ఇండియా', సమగ్ర అభివృద్ధి వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వంశధార ఆఫ్‌షోర్ నిర్వాసితులకు న్యాయం చేయాలని, కార్గో ఎయిర్‌పోర్టు కోసం బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. జీడి కార్మికులకు కనీస వేతనాలతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర సుందర్ లాల్, నాయకులు సీహెచ్ రవి, ఎంగిలాకు, కుమార్, నాయుడు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 10న జైల్ భరో




**పలాస, ఆగస్టు 6 (వార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సన్నాహక సమావేశం కోసంగిపురం జంక్షన్‌లోని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కార్యాలయంలో సీఐటీయూ నాయకుడు ఎన్. గణపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ అమెరికాతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని, బలవంతపు భూసేకరణ పేరుతో రైతులకు అన్యాయం జరుగుతోందని వారు ఆరోపించారు. కార్మిక చట్టాలను కుదించి లేబర్ కోడ్‌లను అమలు చేయడం ద్వారా కార్మికులు, ఉద్యోగుల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. కనీస వేతనాల అమలు, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల అమలు, రైతు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టడంతో పాటు ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇంటి పట్టాలు, ఇళ్లు, సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, ప్రశ్నించే వారిపై నిర్బంధ చర్యలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 10న పలాసలో నిర్వహించే ప్రదర్శన, ధర్నా, జైల్ భరో కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం నాయకుడు కె.మోహనరావు, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకుడు టి. సన్యాసిరావు, న్యూడెమోక్రసీ నాయకుడు జుత్తు వీరాస్వామి, పౌరహక్కుల సంఘం నాయకుడు పి. దానేసు, ఏఐకేఎం నాయకుడు మద్దిల రామారావు, సీఐటీయూ నాయకుడు ఎస్. లక్ష్మీనారాయణ, పీడీఎస్‌యూ నాయకుడు ఎం. వినోద్‌కుమార్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు జి. బాలకృష్ణ, సీపీఐ నాయకుడు వి. ముకుందరావు, జీడి రైతు సంఘం నాయకుడు టి. అజయ్‌కుమార్, జనశక్తి నాయకుడు కోనేరు రమేష్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు ఎంపల్ల కామేశ్వరరావు, టి. భాస్కరరావు, టి. రాజు, పౌరహక్కుల సంఘం నాయకుడు పి. వైకుంఠరావు, ఏఐసీటీయూ నాయకుడు పి. నాగేశ్వరరావు, జి. జగదీష్, ఎం. రాజారావు, కె. దుష్యంత్ తదితరులు పాల్గొన్నారు.

## భవనంపై నుంచి దూకిన దొంగకు గాయాలు

**నరసన్నపేట, ఆగస్టు 6 (వార్త):** నరసన్నపేట పట్టణంలోని శ్రీరాంనగర్‌లో చోరీకి ప్రయత్నించిన ఓ వ్యక్తి భవనం పై అంతస్తు నుంచి దూకి గాయపడిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు బమ్మిడి దేవకుమార్ అనే వ్యక్తి గురువారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో ఓ ఇంటి వద్ద నుంచి మొబైల్ ఫోన్‌ను అపహరించినట్లు సమాచారం. అనంతరం అదే ప్రాంతంలో మరో మొబైల్ ఫోన్‌ను చోరీ చేసేందుకు ప్రయత్నించగా ఇంట్లో ఉన్నవారికి అలికిడి కావడంతో అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో భవనం పై అంతస్తు నుంచి కిందకు దూకడంతో అతడి కాలుకు తీవ్ర గాయమై విరిగినట్లు తెలుస్తోంది. గాయాలతో అక్కడే పడిఉన్న వ్యక్తిని స్థానికులు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వ్యక్తిని నరసన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులు

* ఉద్యోగ ధర్మంతో పాటు సామాజిక ధర్మాన్ని నిర్వర్తించాలి * ఏపీ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య





శ్రీకాకుళం, ఆగస్టు 6 (వార్త): విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని ఏపీ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య ఉద్బోధించారు. ఉద్యోగ ధర్మంతో పాటు సామాజిక ధర్మాన్ని కూడా పవిత్రంగా నిర్వర్తించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఉత్తరాంధ్ర సంక్షేమ యాత్రలో భాగంగా గురువారం జిల్లాలోని పెద్దపాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, గురుకుల ప్రిన్సిపాల్స్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌తో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జవాబుదారీ పరిపాలన ఎంతో ముఖ్యమని, అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా, చెడ్డ పేరు రావాలన్నా అది అధికారుల పనితీరుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. "మంచి పని చేస్తే పాస్ మార్కులు, తప్పు చేస్తే ఫెయిల్ మార్కులు వస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం సాంకేతిక యుగంలో కార్యాలయాల్లో జరిగే ప్రతి అంశం క్షణాల్లో ఉన్నతాధికారుల దృష్టికి చేరుతుందని హెచ్చరించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో "మాటా మంతీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల సమస్యలు, విద్యాభ్యాసం, వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రేమతో కలిపి పెట్టిన అన్నం ముద్దలను ఆయన స్వీకరించి భుజించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. వినాయకం, జిల్లా కో-ఆర్డినేటర్ యశోద లక్ష్మి, ప్రిన్సిపాల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తరాంధ్ర సంక్షేమ యాత్రలో భాగంగా అరసవిల్లిలోని సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




## రాజీయే రాజమార్గం

* పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడంలో మధ్యవర్తిత్వం కీలక పాత్ర * ప్రధాన జిల్లా న్యాయమూర్తి సునీత కొండబోలు * జిల్లా కోర్టు ప్రాంగణం నుండి డే అండ్ నైట్ కూడలి వరకు ర్యాలీ

శ్రీకాకుళం, ఆగస్టు 6 (వార్త): వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వంలో రాజీ పడటమే అసలైన రాజమార్గమని శ్రీకాకుళం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్ఎస్ఏ) అధ్యక్షురాలు, ప్రధాన జిల్లా న్యాయమూర్తి సునిత కొండబోలు స్పష్టం చేశారు. గురువారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన "మధ్యవర్తిత్వం దేశం కోసం - 3.0" అవగాహన ప్రచారంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా కోర్టు ప్రాంగణం నుండి డే అండ్ నైట్ కూడలి వరకు భారీ ర్యాలీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కోర్టుల్లో పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడంలో మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కుటుంబ, వాణిజ్య, ఆస్తి సంబంధిత వివాదాలను అత్యంత గోప్యంగా, తక్కువ ఖర్చుతో, స్వల్ప సమయంలో పరిష్కరించుకోవచ్చని సూచించారు. వివాదాలు ఉన్న ఇరువర్గాలు మధ్యవర్తిత్వాన్ని ఎంచుకుంటే గెలుపోటములు లేకుండా ఇద్దరూ విజేతలుగానే నిలుస్తారని, ఇది వారి మధ్య సత్సంబంధాలను నిలబెడుతుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తమ సమస్యల పరిష్కారానికి కోర్టు దావాల కంటే ముందుగా మధ్యవర్తిత్వాన్ని ఎంచుకోవాలని కోరారు. ఉచిత న్యాయ సహాయం, మధ్యవర్తిత్వ సేవల సమాచారం కోసం డీఎల్ఎస్ఏ టోల్ ఫ్రీ సంఖ్య 15100 ను 24 గంటలు సంప్రదించవచ్చని పిలుపునిచ్చారు. నల్సా మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు. 'వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోండి, మధ్యవర్తిత్వాన్ని ఎంచుకోండి, 'దావా వద్దు - మధ్యవర్తిత్వం ముద్దు' అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ డే అండ్ నైట్ జంక్షన్ వరకు ప్రదర్శనగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు న్యాయమూర్తులు, సీనియర్, ప్యానల్ న్యాయవాదులు, శిక్షణ పొందిన మధ్యవర్తులు, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం, ఆగస్టు 6 (వార్త): ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ బీటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్), బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాగోలు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ పి. ఉదయబాబు ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్)కు సంబంధించి ఎంపీసీ స్ట్రీమ్ వారికి 27 సీట్లు (2 ఈడబ్ల్యూఎస్ కలిపి), బైపీసీ స్ట్రీమ్ వారికి 20 సీట్లు (2 ఈ డబ్ల్యూ ఎస్ కలిపి) మొత్తం 47 సీట్లు అందుబాటులో ఉన్నాయి. బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ)కు సంబంధించి బైపీసీ స్ట్రీమ్ వారికి 73 సీట్లు, ఎంపీసీ స్ట్రీమ్ వారికి 32 సీట్లు కేటాయించారు. ఇంటర్మీడియట్ (ఎంపీసీ / బైపీసీ) పూర్తి చేసి, ఈఏపీ సెట్-2026 ర్యాంకు సాధించిన విద్యార్థులు ఈ కోర్సులకు అర్హులన్నారు. 31 డిసెంబర్ 2026 నాటికి జనరల్/ఓబీసీ అభ్యర్థుల వయస్సు 17 నుండి 22 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, పిహెచ్ అభ్యర్థులకు 25 సంవత్సరాల వరకు, రైతుల కోటా అభ్యర్థులకు 27 సంవత్సరాల వరకు సడలింపు ఉంటుంది. రైతుల కోటా (40% సీట్లు) కింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల తల్లిదండ్రులకు కనీసం 1 ఎకరం వ్యవసాయ భూమి ఉండాలి. అభ్యర్థి 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మధ్య కనీసం 4 సంవత్సరాలు గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో చదివి ఉండాలి. సంబంధిత తహశీల్దార్ ధృవీకరించిన ఫారం-1, ఫారం-2, 1బి అడంగల్ ప్రతులను దరఖాస్తుకు జతపరచాలి. భౌతిక రూపంలో నింపిన దరఖాస్తులను అవసరమైన సర్టిఫికెట్లతో కలిపి ఆగస్టు 10, 2026 సాయంత్రం 4 గంటలలోపు "రిజిస్ట్రార్, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, పరిపాలనా భవనం, గుంటూరు - 522034" చిరునామాకు రిజిస్టర్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ ద్వారా అందజేయాలి. దరఖాస్తు ఫీజు రూ. 2,000/- (ఎస్సీ/ఎస్టీ/పిహెచ్ అభ్యర్థులకు రూ. 1,000/-) డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. బైపీసీ స్ట్రీమ్ అభ్యర్థులకు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే సదుపాయం కలదు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ angrau.ac.in సందర్శించవచ్చని లేదా 8125729592, 7331148417, 7893520988, 998987921 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## ధాయ్ ఆఖర్' లేఖా రచన పోటీలు

శ్రీకాకుళం, ఆగస్టు 6 (వార్త): భారత తపాలా శాఖ పోస్టల్ విభాగం శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి గాను "ధాయ్ ఆఖర్" లేఖా రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ వండానా హరిబాబు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ పోటీలు 2026 ఆగస్టు 1 నుంచి అక్టోబర్ 31 వరకు నిర్వహించబడతాయని, ఈ ఏడాది పోటీ అంశం భూమాతకు ఒక లేఖ - ప్రకృతిని పరిరక్షిస్తాననే నా వాగ్దానం"గా నిర్ణయించారని, ఈ పోటీలు 18 ఏళ్ల లోపు, 18 ఏళ్లు పైబడిన వారు అనే రెండు విభాగాల్లో జరుగుతాయని, చేతిరాతలో ఏ4 సైజు కాగితంపై గరిష్టంగా 1000 పదాలు, భారతీయ భాషలలో ఐఎన్‌సీ ఫార్మాట్‌లో గరిష్టంగా 500 పదాలు మించకూడదని తెలిపారు. 2026 జనవరి1 నాటికి అభ్యర్థుల వయస్సు ఆధారంగా విభాగాలు నిర్ణయిస్తారు. పాల్గొనేవారు వయస్సు ధృవీకరణకు సంబంధించిన పత్రాలు లేదా గుర్తింపు కార్డు సమర్పించాలి. పోటీలు తెలుగు, ఇంగ్లీష్, హిందీ తదితర భారతీయ భాషల్లో పోటీలు నిర్వహించబడతాయన్నారు. మొదటి బహుమతి 25,000, రెండో బహుమతి 10,000, మూడో బహుమతి 5,000చ జాతీయ స్థాయిలో మొదటి బహుమతి రూ.50,000, రెండో బహుమతి రూ.25,000, మూడో బహుమతి రూ.10,000 ఇవ్వనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ లేఖలను శ్రీకాకుళం డివిజన్, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు, కోర్టు వెనుక, ఎస్.ఆర్.ఆర్. డి కాలేజీ సమీపం, శ్రీకాకుళం - 532001 చిరునామాకు స్పీడ్ పోస్టు ద్వారా పంపాలని సూచించారు.

## దీన్ దయాళ్ స్పార్శ యోజన పోటీ పరీక్ష

2026- 27 విద్యా సంవత్సరానికి గాను, దీన్ దయాళ్ స్పార్శ యోజన పోటీ పరీక్షలకు ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ వి.హరిబాబు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల్లో స్టాంపులు సేకరణపై ( ఫిలాటెలీ)పై ఆసక్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ పథకం కింద ఎంపికైన ప్రతి విద్యార్థికి నెలకు 500 చొప్పున సంవత్సరానికి 6000 రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గరిష్టంగా 10 మంది చొప్పున మొత్తం 40 మంది విద్యార్థులు ఈ ఉపకార వేతనానికి ఎంపిక చేయబడతారన్నారు. విద్యార్థులు కనీసం 60 శాతం మార్కులు ఎస్సీ, ఎస్టీలకు, 55శాతం ఉంటే అర్హులని తెలిపారు. పాఠశాలల్లో ఫిలాటెలీ క్లబ్ సభ్యులై ఉండాలి. ఫిలాటెలీ క్లబ్ లేని పాఠశాల విద్యార్థులు తపాలా శాఖలో (ఫణాా) అకౌంట్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ రాత పరీక్ష సెప్టెంబర్ 30న శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించబడుతుందని దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ సెప్టెంబర్ 16, 2026 అని అవసరమైన ధ్రోపత్రాలతో పాటు స్పీడ్ పోస్ట్ ద్వారా పోస్టుమాస్టర్ జనరల్ విశాఖపట్నం రిలీజియన్ -530017 చిరునామాకు పంపించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

* మాతా శిశు మరణాలు తగ్గాలి * యాక్ట్‌పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి * పి.సి.పి.యన్.డి.టి చట్టం ఉల్లంఘనలపై కఠిన చర్యలు * జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్




శ్రీకాకుళం, ఆగస్టు 6 (వార్త): జిల్లాలో మాతా శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో మాతా శిశు మరణాలపై వైద్యారోగ్య శాఖ అధికారులతో కలిసి ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. మాతా శిశు మరణాలపై జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆయన లోతుగా విచారణ చేపట్టారు. మాతృ మరణాలకు గల ప్రాథమిక వైద్య కారణాలు, క్షేత్రస్థాయి నుంచి అందిం చిన ఆరోగ్య సేవలు, వివిధ ఆసుపత్రుల్లో లభించిన చికిత్స తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. గర్భిణులకు హిమో గ్లోబిన్, బీపీ వంటి కీలక పరీక్షలతో పాటు అన్ని ల్యాబ్ టెస్టులు సకా లంలో పూర్తి చేయాలన్నారు. గర్భిణుల స్కానింగ్ నివేదికలను తప్పని సరిగా జనరల్ ఫిజీషియన్లకు చూపించి వైద్య పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. గర్భధారణ సమయంలో ప్రమాదకర లక్షణాలు కనిపిస్తే తక్షణమే అప్రమత్తమై తగిన వైద్య సలహాలు, చర్యలు తీసుకోవాలని సూచించారు. శిశు మరణాల నివారణకు సైతం పలు కీలక సూచనలు చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, చేయించుకోవడం లేదా ప్రోత్సహించడం నేరమని, ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.50,000 వరకు జరిమానా విధిస్తామనే విషయాన్ని విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లాలో అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో 50% కన్నా ఎక్కువ జరుగుతున్న సిజేరియన్ ఆపరేషన్లపై తగు వివరణ ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా భ్రూణహత్యలు జరగడానికి వీల్లేదని జాయింట్ కలెక్టర్ ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. గుట్టుచప్పుడు కాకుండా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వైద్య ఆరోగ్యశాఖ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనివేళల్లో వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండి రోగులకు ఉత్తమ సేవలు అందించాలని నిర్దేశించారు. పి.సి.పి.యన్.డి.టి చట్టం 1994ను సమర్థవంతంగా అమలుచేయడానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమన్నారు. జిల్లాలో ఎవరైనా పి.సి.పి.యన్.డి.టి చట్టాన్ని ఉల్లంఘిస్తే టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 18002332447 కు ఫోన్ చేయాలని సూచిస్తూ సంబంధిత పోస్టర్ విడుదల చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఐ.సి.డి.యస్. పి.డి. సుగుణ, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (ఇన్చార్జి) టి శ్రీకాంత్, సీనియర్ రిటైర్డు జడ్జి పప్పల జగన్నాథం, డి.ఐ.ఓ డా.రామ్ దాస్, డి.సి.హెచ్.ఎస్. డా.విజయలక్ష్మి, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివరంజని, డిపిఎమ్ఓ బి రవీంద్ర, రిమ్స్ వైద్యులు డా.ఆర్.శిరీష, డా.రాజేష్, డిప్యూటీ డెమో కె.యర్రన్న, డిప్యూటీ హెచ్.ఇ.ఓ.పి. మోహిని రత్నకుమారి, కమిటీ మెంబర్లు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

* మతం మారినా సామాజిక వివక్ష తొలగలేదు * దళిత హక్కులకు మతం అడ్డంకి కాకూడదు * మత స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలి * మతం పేరుతో రాజ్యాంగ హక్కులకు కోతనా? * కుల వివక్షకు మతం కొలమానం కాదన్న జేఏసీ * కమిషన్‌కు సమగ్ర నివేదిక సమర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత, ఆదివాసి సంఘాల జేఏసీ నేతలు * దళితుడి కులం మారదు... హక్కులు ఎందుకు మారాలి? * జస్టిస్ కె.జి. బాలకృష్ణన్‌కు రాష్ట్ర దళిత, ఆదివాసీ సంఘాల జేఏసీ నేతలు వినతి



శ్రీకాకుళం, ఆగస్టు 6 (వార్త): దళిత హిందువులు, దళిత బౌద్ధవులు, దళిత సిక్కులకు ఎస్సీ హోదా కల్పించినట్టే దళిత క్రైస్తవులకూ కల్పించాలని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత, ఆదివాసీ సంఘాల జేఏసీ అధ్యక్షుడు డా.కంఠ వేణు , ప్రధాన కార్యదర్శి తైక్వాండో శ్రీను లు భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి, షెడ్యూల్డ్ కుల హోదాపై విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ కె.జి. బాలకృష్ణన్‌ను కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన సామాజిక వివక్ష పోదని అన్నారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కుల ప్రకారం దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వడం సామాజిక న్యాయానికి అనుగుణమని చెప్పారు. గతంలో కాకా కాలేల్కర్ కమిషన్, జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సహా పలు కమిషన్లు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని సిఫారసు చేశాయని గుర్తు చేశారు. ఆ నివేదికలను పరిగణనలోకి తీసుకుని బాలకృష్ణన్ కమిషన్ కూడా సానుకూల సిఫారసు చేయాలని కోరినట్లు వారు తెలిపారు.మతం మారినంత మాత్రాన కుల వివక్ష అంతరించిపోదని.. అలాంటప్పుడు దళితులకు రాజ్యాంగం కల్పించే రక్షణలు మతం పేరుతో నిరాకరించడం ఎంతవరకు సమంజసమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత, ఆదివాసీ సంఘాల జేఏసీ నేతలు ప్రశ్నించారు. షెడ్యూల్డ్ కుల హోదాను మతంతో ముడిపెట్టిన విధానాన్ని పునఃసమీక్షించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత, ఆదివాసీ సంఘాల జేఏసీ అధ్యక్షుడు డా.కంఠ వేణు, ప్రధాన కార్యదర్శి తైక్వాండో శ్రీను లు భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి, షెడ్యూల్డ్ కుల హోదాపై విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ కె.జి. బాలకృష్ణన్‌ను కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. రాజ్యాంగంలోని సమానత్వ హక్కు, మత స్వేచ్ఛ, వివక్ష నిషేధం వంటి మౌలిక సూత్రాలను ప్రస్తావిస్తూ.. మతం మారిన దళితులు కూడా అదే సామాజిక వివక్ష, అవమానాలు, కులపరమైన దాడులను ఎదుర్కొంటున్నారని వివరించారు. అయినప్పటికీ దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు షెడ్యూల్డ్ కుల హోదా, సంక్షేమ పథకాలు, చట్టపరమైన రక్షణలు అందకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్-25 ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛ కల్పిస్తోందని, కానీ మతం మార్చుకున్న కారణంగా చారిత్రకంగా వెనుకబడిన దళితులు తమ రాజ్యాంగ పరిరక్షణలను కోల్పోతున్న పరిస్థితి ఏర్పడిందని జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది. మతం కారణంగా సామాజిక వాస్తవాలు మారకపోయినా, చట్టపరమైన హక్కులు మాత్రం మారిపోవడం రాజ్యాంగ న్యాయసూత్రాలకు విరుద్ధమని కమిషన్ దృష్టికి తీసుకెళ్లింది. 1950 ఉత్తర్వుపై పునః సమీక్ష కోరిన జేఏసీషెడ్యూల్డ్ కులాల హోదాను మతంతో అనుసంధానించిన 1950 రాష్ట్రపతి ఉత్తర్వులో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని, కుల వివక్షను ఎదుర్కొంటున్న ప్రతి దళితుడికి మతభేదం లేకుండా రాజ్యాంగ పరిరక్షణలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి కమిషన్ సిఫార్సు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద లభించే రక్షణలు కూడా కుల వివక్షను ఎదుర్కొంటున్న ప్రతి దళితునికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సానుకూల స్పందనజస్టిస్ కె.జి. బాలకృష్ణన్ వినతిపత్రాన్ని స్వీకరించి, అందులో పేర్కొన్న అంశాలను కమిషన్ పరిశీలనలో భాగంగా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.

## టీబీ నిర్మూలనకు ఎన్‌సీసీ క్యాడెట్లు కృషి చేయాలి

ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ శశాంక్ కుష్వాహా

శ్రీకాకుళం, ఆగస్టు 6 (వార్త): క్షయ వ్యాధి (టీబీ) లేని సమాజ స్థాపనకు, ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ బాధితులకు అండగా నిలవడానికి ప్రతి ఎన్‌సీసీ క్యాడెట్ ముందుండాలని 14 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ శశాంక్ కుష్వాహా పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలో "టీబీ ముక్త్ భారత్" కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. క్షయ వ్యాధిపై సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, బాధితులకు అవసరమైన సహాయం అందిస్తూ వారిలో ధైర్యం నింపాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో టీబీ లక్షణాలు, నివారణ చర్యలు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతతో పాటు పూర్తిస్థాయి చికిత్స తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను క్యాడెట్లకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా సమాజంలో టీబీ నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని ఎన్‌సీసీ క్యాడెట్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా వైద్య శాఖ ప్రతినిధులు నాగ మల్లేష్, దివాకర్, చిరంజీవిలతో పాటు సీనియర్ డివిజన్, సీనియర్ వింగ్‌లకు చెందిన మొత్తం 117 మంది క్యాడెట్లు, వాలంటీర్లు పాల్గొన్నారు. సదస్సులో లెఫ్టినెంట్ కల్నల్ ప్రదీప్ కే. మీనన్, సబ్ మేజర్ బల్వంత్ సింగ్, నాయబ్ సుబేదార్ రామ్‌జీ యాదవ్, హవిల్దార్ కే. శంకరయ్య, మేజర్ మహేష్ వంగా, కెప్టెన్ కే. రవి కుమార్, ఎన్‌సీసీ సిబ్బంది పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546